

సంగారెడ్డి : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్

# సమస్యలు పరిష్కరిస్తా

- రోడ్డు పూర్తిచేశా.. ఓట్లు వేయండి..
- రోడ్డు కాకుంటే ఓట్లడగనని శపథం చేశా
- అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్
- సంగారెడ్డి మండలంలో ప్రచారం

సంగారెడ్డి/ సంగారెడ్డి అర్బన్/ కొండాపూర్, నవంబర్ 11 : బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ జోరుగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. మీ సేవకుడిగా పని చేస్తా.. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గత ఎన్నికల్లో ఓడినా ప్రజల మధ్యనే ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నానని అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి–కొత్లాపూర్ రోడ్డు పూర్తయితే తప్పా గ్రామంలో అడుగుపెట్టనని శపథం చేశానని, ఇప్పుడు రోడ్డు పూర్తి చేశానని ఈ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని చింతా ప్రభాకర్ అభ్యర్థించారు.

సంగారెడ్డి మండలం కొత్లాపూర్ గ్రామంలో శనివారం మహిళలు, గ్రామస్తులు పెద్దఎత్తున స్వాగతం పలుకుతూ మంగళహారతులతో దీవెనలు అందంచారు. మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి భారీ గజమాలను చింతా ప్రభాకర్‌ను సన్మానించారు. అల్లూర్ వెళ్లే రోడ్డుపై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను చూసి, తనను గెలిపించాలన్నారు. ఎన్నికలు రాగానే ప్రతిపక్షాల నాయకులు అది చేస్తాం..ఇది చేస్తాం అంటూ మాయమాటలు చెప్పి మోసం చేస్తారని.. వారి మోసాలకు గురికావొద్దన్నారు. 2014 ఎన్నికల్లో కొత్లాపూర్ గ్రామంలో తనకు భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచారంలో డీసీసీబీ వైస్ చైర్మన్, సంగారెడ్డి నియోజకవర్గ ఎన్నికల కో కన్వీనర్ పట్నం మాణిక్యం, సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జడ్పీటీసీ సునీత, నాయకులు ముఖీమ్, చక్రపాణి, వెంకటేశం, దశరథ్, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**రూ.4500 కోట్లతో అభివృద్ధి పనులు చేశా..**

సంగారెడ్డి మండలంలోని గుడితండా, దాసుగడతండా, గౌడిచర్ల, ఇస్మాల్‌ఖాన్‌పేట గ్రామాల్లో చింతా ప్రభాకర్ ఎన్నికల ప్రచారం చేశారు. చింతా ప్రభాకర్‌కు దాసుగడ్డతండా గ్రామస్తులు స్వాగతం పలికి, గజమాలతో సత్కరించారు. హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో తనను ఓట్లేసి అశీర్వదించాలని, సేవకుడిగా పని చేస్తానన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో రూ.4500కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేశానని.. ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉంటున్నానన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మణిక్యం, జడ్పీటీసీ సునీతామనోహర్ గౌడ్, సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, సర్పంచ్ మోహన్‌నాయక్, మనబీన్ పౌండర్ ముఖిమ్ అనురాధారెడ్డి, బీఅర్ఎస్ మండలాధ్యక్షుడు చక్రపాణి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం..**

కొండాపూర్ మండలంలోని మల్కాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం జేస్తున్నారు. బీఆర్ఎస్ ప్ర భుత్వ పథకాలను ప్ర జల్లోకి తీసుకెళ్లేందు కు నాయకులు గడప గడపకూ తిరుగుతున్నారు. ప్రచారంలో ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ అనిల్, సీనియర్ నా యకుడు గజ్జల రాజాగౌడ్, సొసైటీ చైర్మన్ పవన్ కుమార్, రైతు నాయకుడు దేవేందర్ తదితరులు


సంగారెడ్డి : కొత్లాపూర్‌లో చింతా ప్రభాకర్ ఎన్నికల ప్రచారం


సంగారెడ్డి : కొత్లాపూర్‌లో విజయఖడ్గం చూపుతున్న ప్రభాకర్


సంగారెడ్డి : చింతా ప్రభాకర్‌కు విజయ తిలకం దిద్దుతున్న మహిళ

## చింతా ప్రభాకర్ కారులో తనిఖీ


చింతా ప్రభాకర్ వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు

సంగారెడ్డి, నవంబర్ 11 : బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ కారును పోలీసులు తనిఖీ చేశారు. సంగారెడ్డి మండలంలో ఎన్నికల ప్రచారం ముగించుకుని తిరుగు ప్రయాణంలో సంగారెడ్డికి వస్తున్న ఆయన వాహనాన్ని ఎంఎన్ఆర్ దవాఖాన సమీపంలో నాందేడ్ బైపాస్ రోడ్డు వద్ద పోలీసులు తనిఖీ చేశారు. తనిఖీలకు సహకరించడంతో పోలీసులు సంతోషం వ్యక్తం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ క్రింది కోర్సులకు శిక్షకులు కావలెను: డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, కంప్యూటర్ మరియు ల్యాప్‌టాప్ హార్డ్‌వేర్. సంగారెడ్డి X రోడ్ ఎదురుగా కలెక్టరేట్, ప్రధాన మంత్రి కౌశల్ కేంద్రం. 7730068196, 9618824754కు కాల్ లేదా వాట్సాప్ చేయండి.
NT-322748

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

**DISTRIBUTORS WANTED**

★ Wanted 4G బ్రాండ్ పరోటా (Parota) ప్యాకెట్స్ మార్కెటింగ్ మరియు సేల్స్ కొరకు మండలాలు మరియు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. 8074422844.
NT-320905-All

**KIDNEY STONES**

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**BUSINESS OFFER**

★ మా ఫ్రాంచైసీ ద్వారా ఇంట్లో ఉంటూ Onlineలో మా Products Sales చేస్తూ రోజుకు 1500 to 2000 వరకు సంపాదించుకోండి. Investment: 35,000/-. 8885714703.
NT-320361-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


కేతకి సంగమేశ్వరస్వామి ఆలయంలో ఎన్నికల పరిశీలకులు, అదనపు డీజీపీ దయాల్ గంగ్వాల్, డీఎస్పీ రఘు, ఎస్సై రాజేందర్ రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ అధికారులు, అర్చకులు.- ఝరాసంగం, నవంబర్ 11


కొండాపూర్ : మల్కాపూర్ గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు





చింతా ప్రభాకర్ సమక్షంలో కౌన్సిలర్ జలేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన యూత్ కాంగ్రెస్ నాయకులు

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

సంగారెడ్డి, నవంబరు 11 : బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం సంగారెడిలోని క్యాంపు కార్యాలయంలో 37వ వార్డు కౌన్సిలర్ జలేందర్ రావు ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. సంగారెడ్డిలో చింతా ప్రభాకర్ విజయానికి కృషి చేస్తామని కాంగ్రెస్ నేతలు అన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు గెలిపిస్తాయన్నారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్, టీఎన్జీవోస్ మాజీ జిల్లా అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్థంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/హుస్నాబాద్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657